నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

పాలకోడేరు : మోగల్లు పంచాయతీలో ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని, వెంటనే విచారణ జరిపించాలని కోరుతూ పిజిఆర్‌ఎస్‌లో కొంతమంది ఫిర్యాదు చేశారు. మోగల్లు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కె.సుజాత 2021–22 సంవత్సరానికి సంబంధించి పంచాయతీ నిధుల నుంచి వర్క్ నిమిత్తం రూ.27,45,609 ఖర్చు నిమిత్తం రూ.14,03,953 మొత్తం రూ.41,49,562 తన సొంత ఖాతాకు జమ చేసుకున్నారని గ్రామానికి చెందిన జాలే సునీత, కోనాల ప్రకాష్, ఐదో వార్డు మెంబర్ పి.వెంకటరాజు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ట్యాంక్ వాచర్‌గా పనిచేస్తున్న గంగరాజుకి ఇవ్వవలసిన బిల్లు అతనికి సొంత అకౌంట్ ఉన్నప్పటికీ అతని అకౌంటుకి కాకుండా కార్యదర్శిగా పనిచేస్తున్న సుజాత అకౌంట్‌కు జమ చేసుకున్నట్లు తెలిపారు. మంచినీటి చెరువులో ఒకే సంవత్సరంలో నాలుగు సార్లు చేపలు వేసినట్లు చూపించి నిధులు పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి సుజాతపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలపై సమర శంఖారావం

ప్రజాచైతన్య సైకిల్ యాత్ర ముగింపు ధర్నాకు తరలొచ్చిన పేదలు
మండుటెండలో సమస్యల పరిష్కారం కోరుతూ నినాదాల హోరు
సిపిఎం ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం
పోరాటాలకు సన్నద్ధం కావాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాగ్రహం తప్పదు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం
ప్రభుత్వ కాలనీలను ప్రతిపక్ష కాలనీలుగా చూడడం సిగ్గుచేటు
సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్



ధర్నాలో నినదిస్తున్న జిల్లా నలుమూలల నుంచి తరలొచ్చిన పేదలు

ప్రజాశక్తి - భీమవరం

కష్టాలు.. కన్నీళ్లు.. ఎన్నోఏళ్లుగా నిరీక్షణ.. రోజులు గడిచిపోతున్నా సమస్యల పరిష్కారం కనుచూపు మేరలో కానరాని దుస్థితి. ఈ క్రమంలో సిపిఎం ప్రజాచైతన్య యాత్ర వారిలో స్ఫూర్తి రగిల్చింది. తమ సమస్యల పరిష్కారం కాలు కదిపి సమరనాదం మోగిస్తేనే సాధ్యమని నమ్మిన ఆ నిరుపేదలు వందలాదిగా కలెక్టరేట్‌కు తరలొచ్చారు. సిపిఎం చేపట్టిన మహాధర్నాలో పాల్గొని తమ సమస్యలు ఏకరువు పెట్టారు. ఆపై సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని నినదించారు.


సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నేత బలరాంకు సమస్యలు వివరిస్తున్న మహిళ

ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్ల సమస్య పరిష్కారానికి సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ముగింపులో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం చేపట్టిన మహాధర్నా విజయవంతమైంది. మండుటెండను సైతం లెక్క చేయకుండా చంటి పిల్లలను చంకనేసుకుని తల్లులు, వృద్ధులు ఆటోలు, ట్రాక్టర్లు, మినీ వ్యాన్లు, మోటర్ సైకిళ్లపై ధర్నాకు తరలిరావడం గమనార్హం. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం హోరెత్తింది. తొలుత సైకిల్ యాత్ర బృందం ధర్నా ప్రాంగణానికి చేరుకోగా యాత్ర దళ నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎర్రకండువా కప్పి స్వాగతం పలికి అభినందించారు. వేదికపై గోపాలన్‌తోపాటు దళ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, కారుమంచి క్రాంతిబాబు, ఇంజేటి శ్రీనివాస్, మల్లిపూడి ఆంజనేయులు, బత్తుల విజయ్‌కుమార్ , బక్కూరి నాగేశ్వరరావు, పెనుగంటి దుర్గారావు, పత్తివాడ నాగేంద్ర, షేక్ వలీ, మామిడిశెట్టి రామాంజనేయులు, శేషపు అశ్రియ్య, వెంకటరత్నం, త్రిమూర్తులుకు వి.శ్రీనివాసరావు ఎర్ర కండువాలు కప్పి అభినందించారు. అనంతరం చేపట్టిన ధర్నాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నిరుపేదలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రధాన సమస్యలు నేతల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ప్రజల నుంచి నేతలు వినతులు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్న ప్రముఖులు జిల్లాలోనే ఉన్నారన్నారు. అభివృద్ధి చెందిన జిల్లాలో పేదల ఇళ్ల సమస్యను పట్టించుకునే నాధుడు లేకపోవడం బాధాకరమన్నారు. ఉండి ఎంఎల్‌ఎ చాలా ప్రముఖులని, అయితే ఇళ్లు కూలగొట్టడానికా ఆయనకు ఓటు వేసిందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదల ఇళ్లు తొలగించడం మానుకుని ధైర్యం ఉంటే అనధికార లేఅవుట్‌లో ఉంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసాన్ని తొలగించే ధైర్యం మీకుందా అని నిలదీశారు. జిల్లాలో 20 వేలకుపైగా టిడ్కో ఇళ్లు ఉన్నాయని, వాటిలో ఎక్కడా కనీస సౌకర్యాలు లేవని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే వాటిని లబ్ధిదారులకు స్వాధీనం చేయకపోతే తామే పేదలను తీసుకెళ్లి స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, కౌరు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, నేతలు దూసి కళ్యాణి, పుగాకు పూర్ణ, కె.రాజారామ్మోహన్‌రాయ్, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్, సీనియర్ నేత జుత్తిగ నరసింహామూర్తి పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు స్వాగతం పలుకుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

ప్రజలు ఓట్లేసి అధికారం కట్టబెడితే వారి సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు సృష్టించడం కూటమి ప్రభుత్వానికి సరికాదు. జిల్లాలో అనేక సమస్యలతో నిరుపేదలు సహవాసం చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇవేమీ పట్టడం లేదు. సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని నిరుపేదలు కన్నీరు మున్నీరవుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించదు. పేదల ఇళ్ల తొలగింపు అన్యాయం. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలి. ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజాగ్రహానికి గురవ్వక తప్పదు.

సిపిఎం నేతలతో ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు

డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు



వినతులపై స్పందించి మాట్లాడుతున్న డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు

కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నా వద్దకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ రమణ విచ్చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజానీకం ఎదుర్కొంటున్న సమ స్యలను సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అధికారులకు వివరించారు. దీనిపై స్పందించిన డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు సమస్యలను పరిష్కరించే విధంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు, సిపిఎం నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమస్యలతోపాటు ప్రధానమైన డిమాండ్లను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలాలవారీగా నిరుపేదల నుంచి సేకరించిన వినతులను అధికారులకు అందజేశారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

ప్రతిపక్ష కాలనీలుగా చూడటం సిగ్గుచేటు

సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

జిల్లాలో ప్రభుత్వ కాలనీలు ప్రతిపక్ష కాలనీలుగా మారుతున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వం ఈ విధంగా చూడటం సిగ్గుచేటు. టిడ్కో ఇళ్లను గత ప్రభుత్వం పట్టించుకోకపోతే, ఇప్పుడున్న కాలనీలను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. నేటికీ సమస్యల వలయంగా ప్రభుత్వ కాలనీలు ఉన్నాయి. రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేవు. కనీసం చెత్త బండి, రైస్ బండి కూడా రాని పరిస్థితి. టిడ్కో ఇళ్లు అండమాన్ జైళ్లను తలపించేలా ఉన్నాయి. చచ్చేలోపు ఇల్లు వస్తుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు. తణుకు జయంతి కాలనీలో ఎస్‌టిల ఇళ్లు పడిపోతున్నా పట్టించుకోకపోవడం దారుణం. వెంటనే వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణ చేపడతాం.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

పిజిఆర్‌ఎస్ ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌ఒ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్‌తో కలిసి ఆమె జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 271 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ అధికారులు తమ శాఖలకు సంబంధించిన అర్జీలు పరిశీలించి నిర్ణీత గడువులోగా సంతృప్తికరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్‌ఎస్ అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రభుత్వం ఐవిఆర్‌ఎస్ ద్వారా సమాచార సేకరణ అనంతరం ప్రకటించే ర్యాంకుల్లో జిల్లా మొదటిస్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివాస్' కార్యక్రమంలో భాగంగా గత శనివారం ముఖ్యమంత్రి తణుకు పర్యటన కార్యక్రమాన్ని అధికారులు అందరూ ఎంతో కష్టపడి పనిచేసి విజయవంతం చేశారన్నారు. అక్టోబర్ 2వ తేదీ తర్వాత ముఖ్యమంత్రి జిల్లాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని, ఈలోపే జిల్లాను అత్యంత పరిశుభ్రత జిల్లాగా సిద్ధం చేసేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎదురుచూపులే..!

'సిఎం గారూ.. మా అమ్మకు ఆరోగ్యం బాగోక లేవలేని పరిస్థితిలో ఉంది. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదు. వైద్యం ఖర్చు భారంగా ఉంది. మా అమ్మకు పింఛన్ ఇప్పించి ఆదుకోండి'.. గత శనివారం సిఎం తణుకు పర్యటనలో ఓ యువతి ఆవేదన ఇది.

'నాకు వివాహమై రెండేళ్లు కావొస్తోంది. రేషన్‌కార్డు కోసం సచివాలయానికి వెళ్తే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం లేదని అక్కడి ఉద్యోగులు చెబుతున్నారు. కొత్త రేషన్‌కార్డు కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. త్వరగా ఇప్పించండి'.. గోపాలకృష్ణ అనే యువకుని గోడు ఇది.

- కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం జనం నిరీక్షణ
- కూటమి అధికారంలోకొచ్చి పది నెలలైనా స్పందన కరువు
- ప్రతి సచివాలయంలోనూ వందల సంఖ్యలో దరఖాస్తులు
- సిఎం పర్యటనలో బాధితుల నుంచి ఇవే వినతులు
- ప్రభుత్వ తీరుపై విమర్శల వెల్లువ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలు గడిచిపోయింది. ఇప్పటి వరకూ కొత్త రేషన్‌కార్డులుగాని, పింఛన్లుగానీ మంజూరు చేసిన పరిస్థితి లేదు. అదిగో.. ఇదిగో అంటూ కాలక్షేపపు మాటలతో సరిపెట్టడం మినహా ఆచరణలో మాత్రం ఒక్క అడుగూ ముందుకు పడని పరిస్థితి. దీంతో ఎంతోమందికి రేషన్ కార్డులు, పింఛన్ల కోసం ఎదురుచూపులే మిగులు తున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 1,165 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. ఒక్కో సచివాలయ పరిధిలో సరాసరిన వంద వరకూ కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులు, 50 వరకూ పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లకు సంబంధించి ఎటువంటి

ఉత్తర్వులూ జారీ చేయకపోవడంతో ఆన్‌లైన్ ప్రక్రియ లేకుండాపోయింది. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ జనం తిరుగుతున్నారు. అనర్హులైన పింఛన్‌దారుల ఏరివేత ప్రక్రియ ముగిసినట్లుగా చెబుతున్నారు. తనిఖీల్లో ఎంతమంది అనర్హులుగా తేలారో అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. ప్రభుత్వం రేషన్, పింఛన్ల భారం తగ్గించుకునేందుకు ఉన్నవాటిని తొలగించడంతోపాటు, కొత్తవి సైతం ఇవ్వడం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కిడ్నీ ఇతర దీర్ఘకాలిక రోగులకు సైతం కొత్త పింఛన్ రాక పోవడంతో ఆయా కుటుంబాలు ఆర్థి కంగా తీవ్ర ఇబ్బందులు పడు తున్నాయి. ప్రభుత్వ పథకం ఏది మంజూరు కావాలన్నా తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి రేషన్‌కార్డుల జారీపై స్పందన లేకుండాపోయింది. గత ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు జనవరి, జూన్‌ల్లో కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేసేది. కూటమి ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకూ ఆ ప్రక్రియ ప్రారంభించలేదు. 2024 డిసెంబర్‌లో ఏలూరు జిల్లాలో 6.31 లక్షల రేషన్‌కార్డులు ఉండగా ఫిబ్రవరి నెలకు వచ్చేసరికి 6.20 లక్షలకు తగ్గిపోయాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 5.67 లక్షల కార్డులు ఉండగా 5.58 లక్షలకు తగ్గిన పరిస్థితి ఉంది. అనర్హుల ఏరివేత పేరుతో భారీగా రేషన్‌కార్డులు తొలగించినట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. పింఛన్ల విషయంలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగింపు ప్రక్రియ గుట్టుగా సాగిస్తున్న ప్రభుత్వం కొత్తవి మాత్రం ఇవ్వడం లేదు. ఎన్నికల సమయంలో రేషన్‌కార్డులు, పింఛన్లపై అనేక హామీలు గుప్పించిన కూటమి అధికారంలోకొచ్చాక మాత్రం నోరు మెదపడం లేదు. దీంతో కూటమి ప్రభుత్వం తీరుపై జనాల్లో ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు ప్రక్రియ చేపట్టాలని అంతా కోరుతున్నారు.

భీమవరంలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

పదో తరగతి పరీక్షలు ప్రారంభం

కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శ్రీ చింతలపాటి బాపిరాజు స్మారకోన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 128 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ భాష తెలుగు పరీక్షకు 22,692 మంది విద్యార్థులకుగాను 22,091 మంది హాజరయ్యారు. 601 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 97.35 శాతం హాజరు నమోదైంది. స్క్వాడ్ 46 కేంద్రాలు, జిల్లాస్థాయి పరిశీలకులు 4 కేంద్రాలు, డిఇఒ 5 కేంద్రాలు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 4 కేంద్రాలు మొత్తం 60 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

ఉండి : పరీక్షకు హాజరైన వికలాంగ విద్యార్థి హనోక్

కాళ్ల : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలిరోజు తెలుగు పేపర్‌కు 722 మందికి గాను 706 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి-1 ఎ.రవీంద్ర తెలిపారు. ఆయా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్ష నిర్వహించారు.

గణపవరం : మండలంలో మొత్తం విద్యార్థులు 744 మంది కాగా 30 మంది విద్యార్థులు హాజరు కాలేదని గణపవరం ఎంఇఒ జి.బాలయ్య తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన ఆరు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కావలసిన మంచినీరు, వైద్యశిబిరాలు, పర్నీచర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 48 మంది ఇన్విజిలేటర్లు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

పెనుమంట్ర : టెన్త్ పరీక్షలకు 98 శాతం విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒలు వై.లక్ష్మీనారాయణ, యు.నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని నాలుగు కేంద్రాల్లో 507 విద్యార్థులకు 501 మంది హాజరు అయ్యారని, ఆరుగురు గైర్హాజరయ్యారని వారు పేర్కొన్నారు. పెనుమంట్ర సెంటర్‌లో 168కి 168 మంది, పొలమూరు సెంటర్‌లో 72కు 71 మంది, మార్టేరు ఎస్‌విజిలో 199కి 195 మంది, మార్టేరు గర్ల్స్‌లో 68కి 67 మంది పరీక్షలకు హాజరైనట్లు వారు తెలిపారు.

వీరవాసరం : వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్, డివైన్‌మెర్సీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్, రాయకుదురు, కొణితివాడ, మత్స్యపురి జిల్లా పరిషత్ హైస్కూల్స్ పది పరీక్షల కేంద్రాలుగా ఉన్నాయి. ఈ కేంద్రాలలో మొత్తం 709 మంది విద్యార్థులకు గాను 397 మంది మొదటి రోజు పరీక్షలు రాయగా 12 మంది హాజరు కాలేదు. వీరితో పాటు మరో పది మంది గతంలో ఫైల్ అయిన విద్యార్థులు పరీక్షలు రాసిన వారిలో ఉన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలోని 11 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. మొత్తం 2,312 మంది విద్యార్థులకు 15 మంది గైర్హాజరు అయ్యారు. నిర్దేశిత సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఎండ ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో విద్యార్థులు పరీక్ష రాయడానికి ఇబ్బందులు పడ్డారు. పాలకొల్లు ఎంఇఒ గుమ్మళ్ల వీరస్వామి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

పెనుగొండ : మండలంలో పదవ తరగతి పరీక్షలకు 6 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ 1, 2 సుభాకర్, పి.రామకృష్ణ తెలిపారు. మొత్తం విద్యార్థులు 1,027 మందికి 1,015 మంది హాజరయ్యారు. 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఆచంట : మండలంలో పరీక్షలకు 504 మంది విద్యార్థులకు 502 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఇఒ ఎ.ఉషారాణి తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన 4 పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కావలసిన మంచినీరు, వైద్యశిబిరాలు, పర్నీచర్ ఏర్పాటు అందుబాటులో ఉంచారు.

మొగల్తూరు : పబ్లిక్ పరీక్షల్లో 790 మంది విద్యార్థులకు గాను 778 మంది హాజరయ్యారని ఎంఇఒ యు.శామ్యూల్ జాన్ తెలిపారు. ఫస్ టైం ఫెయిల్ అయిన విద్యార్థులు 9 మంది విద్యార్థులకు గాను 7 గురు విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొగల్తూరులోని ఐదుగురు, జగన్నాథపురంలో ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.

ఉండి : మండలంలోని ఉండి ఎ, ఉండి బి, ఎన్‌ఆర్‌పి అగ్రహారం, ఉప్పులూరు, యండగండి బాలికల హై స్కూల్ పరీక్ష కేంద్రాలలో 618 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 605 మంది విద్యార్థులు హాజరయ్యారని, 13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ బి.జ్యోతి తెలిపారు.

పాలకొల్లు రూరల్ : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మొత్తం 11 కేంద్రాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. 1,965 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1,950 మంది మాత్రమే హాజరయ్యారు. 15 మంది పరీక్షకు హాజరు కాలేదు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు మొదలయ్యాయని ఎంఇఒ వీరస్వామి తెలియజేశారు.

నరసాపురం : పది పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఎంఇఒ పి.పుష్పరాజ్యం తెలిపారు. తెలుగు పరీక్షకు మండలంలోని పరీక్షా కేంద్రాల్లో 1,748 మంది విద్యార్థులకు 1,708 హాజరవ్వగా 40 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

ఎన్‌టిఆర్ వైద్యసేవ ఫీల్డ్ ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

భీమవరం : 17 ఏళ్లగా అనేక సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకునే నాధులే లేరని ఎన్‌టిఆర్ వైద్య సేవ ఫీల్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులంతా సోమవారం విధులు బహిష్కరించి ఎపి వైద్య మిత్ర కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు యూనియన్ ఆధ్వర్యంలో భీమవరం కలెక్టరేట్ వద్ద శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. గత 17 ఏళ్లుగా, క్యాడర్ అమలు జరగకపోవడంతో ఎంటిఎస్ లేక ప్రభుత్వ, కాంట్రాక్టు ఉద్యోగిగా గుర్తింపు లభించలేదన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన కుటుంబాలకు, సాధారణ వ్యక్తికి వస్తున్న ఎక్స్‌గ్రేషియాతో సరి పెట్టేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి రామ్మోహన్, సభ్యులు రాజేంద్ర, నాగాచార్యులు, మురళీ, భీమరాజు, శివశంకర్, నాగరాజు, లక్ష్మి, వరలక్ష్మి, రామకృష్ణ పాల్గొన్నారు.

ముష్పర్తిపాడులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యతోనే సమాజాభివృద్ధి : హెచ్‌ఎం

గణపవరం : విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ముష్పర్తిపాడు యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకా లక్ష్మీకుమారి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరుతూ సోమవారం గ్రామంలో జరిగిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలల మాయలో పడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాపేటి రామకృష్ణ, జి.నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనర్ల వివాహాలపై సమాచారమివ్వాలి

తహశీల్దార్ రవికుమార్

పెనుమంట్ర : ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్నందున మైనర్ బాలికలకు అక్కడక్కడా వివాహం చేసే ఏర్పాట్లు జరుగుతుంటే ఎవరైనా ఆ సమాచారం తమకు ఇవ్వాలని మండల తహశీల్దార్ వై.రవికుమార్ కోరారు. ఇదే విషయం బ్రాహ్మణ చెరువులోని ఎంపిపి కార్యాలయంలో జరిగిన మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో హాజరైన ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులకు, వారి ప్రతినిధులను కోరినట్లు పేర్కొన్నారు. కొందరు తల్లిదండ్రులు వారి మైనర్ బాలికలకు ఈ మండలంలో కాకుండా వేరే మండలంలో వివాహం జరిపే అవకాశం ఉందని, వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. మైనర్లకు వివాహం చేస్తే, వారికి గర్భస్రావాలు, డెలివరీ సందర్భంలో ఇబ్బందులు వస్తాయని, ఈ విషయాలు తల్లిదండ్రులు గ్రహించి తమ పిల్లల భవిష్యత్, ఆరోగ్యం కోసం బాల్యవివాహం చేసే ఆలోచనలు మానుకోవాలని తహశీల్దార్ హితవు పలికారు.

సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

గణపవరం : గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఉపయోగపడతాయని సరిపల్లి గ్రామ ఉప సర్పంచి కృష్ణసాయి అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై సోషల్ ఆడిట్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.రామాంజనేయులు, ఉపాధి హామీ డిఆర్‌పి వెంకట్ నాయక్ మాట్లాడారు. గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి పరామర్శ

పాలకొల్లు : కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సోమవారం భీమవరంలోని ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. కేంద్ర మంత్రి ఇటీవల న్యూఢిల్లీలో కాలు ప్రమాదానికి గురికాగా ఆయన ఆరోగ్యం గురించి రామానాయుడు వాకబు చేశారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను మాజీ ఎంఎల్‌ఎ అంగర రామ్మోహన్ కూడా విడిగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో పాలకొల్లు జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవింద రాజులు నాయుడు ఉన్నారు.

ప్రెస్ క్లబ్ అదనపు భవనానికి శంకుస్థాపన

పాలకొల్లు : పాలకొల్లు ప్రెస్ క్లబ్ అదనపు భవన విస్తరణకు సోమవారం భూమిపూజ జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ దంపతుల చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, తహశీల్దార్ యడ్ల దుర్గ కిషోర్, పట్టణ సిఐ కె.రజనీ కుమార్ పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎంఎస్.సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు, ఐజెయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ఎపియుడబ్ల్యుజె జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పిటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుకుంటున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు, పోలిశెట్టి శ్రీనివాస్

కొవ్వలిని కలిసిన పోలిశెట్టి

ప్రజాశక్తి - నరసాపురం

టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడుతో జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకుడు పోలిశెట్టి శ్రీనివాస్ సోమవారం భేటీ అయ్యారు. నరసాపురం పట్టణంలోని కొవ్వలి నివాస స్వగృహంలో కలిసి పలు అంశాలపై ముచ్చటించారు. నరసాపురం నియోజకవర్గ అభివృద్ధికి చేయవలసిన పనులపై ఇరువురు చర్చించుకున్నారు.

కాళీపట్నంలో పశువైద్య శిబిరం

మొగల్తూరు : మండలంలోని కాళీపట్నం తూర్పు గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించామని వైద్యురాలు జి.నీలిమ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 78 మూగజీవాలకు వ్యాధి నివారణ టీకాలు వేసామని నీలిమ తెలిపారు. ఈ సేవలో పశువైద్య శాఖ సిబ్బంది ఉన్నారు.

నెలాఖరులోగా ఆస్తిపన్ను చెల్లించాలి

మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య

నరసాపురం : 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలను చెల్లించేందుకు నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉన్నందున పన్నుచెల్లింపుదారుల వీలుగా ఆదివారం సెలవు రోజులలో కూడా క్యాష్ కౌంటర్లు యథావిధిగా పనిచేస్తాయని నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. సోమవారం కమిషనర్ అంజయ్య మున్సిపల్ అధికారులతో మీటింగ్ నిర్వహించారు. పన్ను చెల్లింపునకు నెలాఖరు వరకే గడువు ఉన్నందున నరసాపురం మున్సిపల్ ఆఫీస్ క్యాష్ కౌంటర్లు యథావిధిగా పనిచేస్తాయన్నారు. రెవెన్యూ అధికారులు అడబాల నానాజీ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఎంపిపి దంపతులకు సత్కారం

వీరవాసరం : రాయకుదురు కపులవారి వీధిలో వర్ధాల అంకమ్మ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, చంద్రశేఖర్ దంపతులను గ్రామస్తులు సత్కరించారు. ఇదేవిధంగా గ్రామ నాయకులు గెద్దం భాస్కరరావును కూడా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఐక్యతకు అమ్మవారి జాతరలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ ఐక్యమత్యంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి భాస్కరరావు, ఆలయ కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కారు ఢీ కొని వ్యక్తి మృతి

గణపవరం : చిన్నకారు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని సరిపల్లిలో ఆదివారం రాత్రి జరిగింది. సంఘటనకు సంబంధించి గణపవరం ఎస్ఐ ఎ.మణికుమార్ సోమవారం వివరాలను తెలిపారు. ఆయన కథనం ప్రకారం సరిపల్లి గ్రామానికి చెందిన చనుమూరి నాగేశ్వరరావు(53) వినాయక గుడి వద్ద రోడ్డు పక్కన నడిచి వెళుతుండగా ఎపి 40 సిహెచ్ 4040 నంబరు గల కారు అతన్ని ఢీకొట్టిందన్నారు. కారులోని వ్యక్తి అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ నడిచి వెళుతున్న నాగేశ్వరరావును బలంగా ఢీ కొనడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే నాగేశ్వరరావు చనిపోయినట్లు చెప్పారు. నాగేశ్వరరావు కుమారుడు చనుమూరి వృద్ధి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవరును అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పన్ను వసూళ్లు 40 శాతమే

ఇఒపిఆర్‌డి ఎంవి.భాస్కరరావు

ప్రజాశక్తి - కాళ్ల

21 గ్రామపంచాయతీల్లో 40 శాతం పన్ను వసూళ్లు చేయడం జరిగిందని మండల పంచాయతీ విస్తరణాధికారి(ఇఒపిఆర్‌డి) ఎంవి.భాస్కరరావు తెలిపారు. సాధారణ పద్ధతుల్లో చెల్లింపుల కారణంగా ఆక్రమాలకు చోటు లేకుండా డిజిటల్ చెల్లింపులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నిధుల దుర్వినియోగానికి అవకాశం ఉండదని ఉన్నతాధికారులు, అధికారులు భావిస్తున్నారు. పంచాయతీల్లో మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. పలు విషయాలను ఆయన ప్రజాశక్తితో ముచ్చటించారు.

ప్రశ్న : పన్ను వసూళ్లు ఎంత వరకు పూర్తైంది?

ఇఒపిఆర్‌డి : మండలవ్యాప్తంగా 21 పంచాయతీలు ఉండగా పన్నుల ద్వారా రూ.కోటి 95 లక్షలు వసూళ్లకు ఫిబ్రవరి నెలాఖరు నాటికి రూ.78 లక్షలు వసూలైంది. దాదాపు 40 శాతం మాత్రమే వసూలు చేశారు.

ప్రశ్న : పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయా?

ఇఒపిఆర్‌డి : పంచాయతీల్లో పన్నులు, రుసుముల ద్వారా వచ్చే ఆదాయం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సేవలు పారదర్శకంగా అందేలా స్వర్ణ పంచాయతీ పోర్టల్ అందుబాటులో ఉంది. ఇంటి, కుళాయి పన్నులు, చెరువుల లీజు, తదితర పన్నులు రూ.కోట్లలో ఆదాయం సమకూరుతోంది.

చిట్-చాట్

ప్రశ్న : ప్రస్తుతం పన్నుల చెల్లింపులు ఏవిధంగా జరుగుతున్నాయి?

ఇఒపిఆర్‌డి : పంచాయతీల్లో ఇప్పటికే యుపిఐ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. స్వర్ణ పంచాయతీ పోర్టల్, డిజిటల్ చెల్లింపులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే పాలనలో పారదర్శకతతో పాటు సేవలు వేగవంతమవుతాయి.

ప్రశ్న : మంచినీటి చెరువులో నీటిని నింపుతున్నారా?

ఇఒపిఆర్‌డి : ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్ణయించిన వంతుల వారీ విధానంలో తాగునీటిని అందిస్తున్నారు. మార్చి నెలాఖరు నాటికి మంచినీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపుకోవాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశించాం.

ప్రశ్న : తాగునీటి చెరువులు కొన్ని చోట్ల శుభ్రం చేయలేదు?

ఇఒపిఆర్‌డి : ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చెరువులో తూడు, కర్ర నాచు తొలిగింపు పనులు చేపట్టి మంచినీటి చెరువులు నింపడం జరుగుతుంది. మోడీ, కలవపూడి, పల్లిపాలెం, ప్రాతళ్లమెరక శివారు గ్రామాల్లో పూర్తిస్థాయిలో నింపుతాం.

ప్రశ్న : కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా ఒంటిపూట ఎప్పటి నుంచి అందిస్తారు?

ఇఒపిఆర్‌డి : కుళాయిల ద్వారా ఒంటిపూట మే 15 తరువాత వంతుల వారీగా నీటిని అందిస్తాం.

దయనీయం.. చెంచుల జీవనం

పరిశీలించిన సిపిఎం నాయకులు

జువ్వలపాలెం గ్రామంలోని చెంచుల నివాస ప్రాంతాలు

ప్రజాశక్తి - కాళ్ల

స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్లు కావస్తున్నా ఇంకా చెంచులు జీవనం దయనీయస్థితిలో సాగిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం లేదు. సిపిఎం నేతలు జువ్వపాలెం గ్రామంలో చెంచులు నివాస ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. చెంచుల సంక్షేమం, అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వీరికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జువ్వలపాలెం గ్రామంలో కాలువ గట్టుపై 20 కుటుంబాలు నివసిస్తున్నారు. చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్నారు. చెంచులు నివసించే ప్రాంతంలో మౌలిక వసతులు కరువయ్యాయి. మంచినీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యాలు కూడా సరిగా లేవు. రాత్రివేళ చీకట్లోనే జీవించాల్సిన పరిస్థితి. చెంచులను ఇక్కడి నుంచి తరలించాలన్న యోజనలోనే అధికారులు మౌలిక వసతులు కల్పించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెంచుల్ని మనుషులుగా గుర్తించలేదు. చెంచుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలు చెంచులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. ప్రభుత్వం కట్టించిన పక్కా ఇళ్లలో నివసించేందుకు ఇష్టపడకపోవడం, స్వచ్ఛమైన నీరు లభించకపోవడం వంటి అంశాలు చెంచులను వేధిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన ప్రణాళిక లేకపోవడంతో కాలువ గట్ల వద్ద సమస్యల మధ్యనే చెంచులు కాలం వెళ్లదీస్తున్నారు. ఒకరిద్దరు చెంచులు కూడా గుడిసెలను ఏర్పాటుచేసుకుని ముందుకు సాగడం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. చెంచులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం వారికి కావాల్సిన సౌకర్యాలు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో గండికోట వెంకటేశ్వరరావు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

చెంచుల జీవన పరిస్థితిపై ఆందోళన చేస్తున్న నాయకులు

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి : ఆర్‌డిఒ

నరసాపురం : పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్‌డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 40 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించడం జరిగిందని ఆర్‌డిఒ తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం ద్వారా ప్రజల నుంచి వేదిక ద్వారా ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత పరిశ్రమలు నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

పరిశ్రమలను ప్రమాదరహితంగా నిర్వహించేందుకు నిబంధనల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించి, అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులతో కలిసి జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 54 పరిశ్రమలలో జిల్లాస్థాయి కమిటీ 50 పరిశ్రమలను తనిఖీ చేయడం జరిగిందని, వీటిలో ఐదు పరిశ్రమలు పనిచేయడం లేదన్నారు. తనిఖీల్లో 45 పరిశ్రమల్లో గుర్తించిన లోపాలను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు. వాటిలో 15 ఫ్యాక్టరీల యజమాన్యం లోపాలను సరిచేసి నివేదికను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ కె.వెంకటేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పబ్లిక్ హెల్త్ నర్స్‌గా సత్యవతి

గణపవరం : గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్స్‌గా సిహెచ్‌వి.సత్యవతి బాధ్యతలు తీసుకున్నట్లు పిహెచ్‌సి డాక్టర్ పి.కిరణ్మయి సోమవారం తెలిపారు. సత్యవతి కొణితివాడలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేసి ఉద్యోగోన్నతిపై గణపవరం వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ నూటికి నూరుశాతం ఇచ్చిన టార్గెట్లని పూర్తిచేసి ప్రగతిని సాధిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ జాలాది విల్సన్ బాబు, హెచ్‌విసిహెచ్.పద్మజ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతి

భీమవరం : పాత పిఆర్‌సి కాల పరిమితి ముగిసినందున 12వ పిఆర్‌సిని వెంటనే ఏర్పాటు చేయాలని, పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. ఆమేరకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి సోమవారం కలెక్టరేట్లో వినతిపత్రం అందించారు. 1-07-2023 నుంచి పిఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదని, వెంటనే పిఆర్‌సి ఏర్పాటు చేసి, కమీషనర్‌ను నియమించి ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాగిరాజు సత్యనారాయణ రాజు, జిల్లా కోశాధికారి బివి.రవిప్రసాద్, భీమవరం యూనిట్ అధ్యక్షులు ఎన్ఎస్ఎస్.పాల్, ప్రధాన కార్యదర్శి పి.సీతారామరాజు, కార్యవర్గ సభ్యులు అప్పన సత్యనారాయణ పాల్గొన్నారు.

క్లస్టర్ చేసి విఆర్‌ఒను నియమించొద్దు

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతి

భీమవరం : రాష్ట్రంలో రెండు గ్రామ సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ చేసి విఆర్‌ఒను నియమించడంతో సుమారు 7,500 మంది క్యాడర్ సామర్థ్యం తగ్గిపోతుందని విఆర్‌ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు అన్నారు. స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ నాగరాణికి విఆర్‌ఒల సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందించారు. వినతిని అందించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మినారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జకరయ్య, విఆర్‌ఒల సంఘం భీమవరం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కెనడీ, నరసాపురం డివిజన్ అధ్యకులు కె.సత్తిబాబు, అత్తిలి అధ్యక్షులు బాబులు, భూషణం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, పెదపాలపర్రు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.2/2025 తేది.14-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెదపాలపర్రు గ్రామపంచాయితీ నకు 2025-2026 సం॥నకు అనగా ది.01-04-2025 తేది నుండి ది.31-03-2026 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలు పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది.19-03-2025 తేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, (లేదా) వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి, అదే రోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణ 2 వ్యక్తులు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా తత్సమానమైన
2	మంచినీటి సరఫరా వదులుట, కట్టుటకు 1 వ్యక్తి	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా తత్సమానమైన
3	వీధిదీపములు రిపేరు చేసి, కొత్తవి వేయుటకు 1 వ్యక్తి	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా తత్సమానమైన

గమనిక: 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును. 3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దుచేయుటకు గ్రామపంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **గంటా రాకేష్‌కుమార్**
సర్పంచ్, పెదపాలపర్రు గ్రామపంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **యం. గోవర్ధనరావు**
గ్రామపంచాయితీ కార్యదర్శి, పెదపాలపర్రు
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

PUBLICATION

My client namely **SEEMAKURTHI JAYA SRI, D/o.Sri Rama Gangaraju, (Adhar No.93009601 4745) R/o.Koyyalagudem Village and Mandal.** Her Passport Number **R2780217** which was issued by the Government of India at Visakhapatnam dated **03-07-2017** and she was lost the same at Zerox Shop in Kannapuram Road in Koyyalagudem Village on **05-03-2025.** I have been searching for same in surrounding areas along with my people also, but no use. I could not trace the same till today. If any-one find out the passport please contact us.

Sri. Dr.Solasa Ravi Dharma Raju,
Advocate, Chintal Road, Aswaraopeta Road,
Jangareddigudem Town,
Now Eluru Dist. Cell: 9951666636.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE COURT : NARSAPUR

E.P.No.13/2024 in O.S.No.9/2023

Between:
Perikela Sri Hari Satyanarayana Hari Babu ...Petitioner/DHR
And
Sri Eda Samuel David ...Respondent/JDR

The petitioner filed the petition against you for claiming decree amount The petitioner sending notices through court and Registered post to you for several times. But the said notices were returned. As per the directions issued by this Hon'ble Court I here by issued notice to you through paper publi-cation and informed you that the case stands posted to **24-03-2025** for your appearance. I advised you to attend the court with out fail on **24-03-2025 at 10.30 A.M.** in the above cour by personally or through your advocate. Other wise, the court will be decide in your absence and you will obliged the same.

Sd/- R.G.Kumar
Narsapur — Advocate, Narsapur.
Dt.16-03-2025 — Cell: 9182911146

గ్రామపంచాయతీ కార్యాలయము, గూటాల, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

టెండరు నోటీసు

రి.క. నెం.1/2025 తేది.15-3-2025

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, గూటాల గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన తెల్పిన వివిధ సేవలు నిర్వహించుటకు మరియు వివిధ రకాల సామాగ్రి సప్లయి చేయుటకు సంబంధించిన సీల్డు టెండర్లు ది. 20-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 2.00 లకు గ్రామపంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలేను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00లకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరం	పోస్టుల సంఖ్య	ధరావత్తు రూ.లలో
1	ట్యాంకు ఆపరేటరు పోస్టులు	03	100/-
2	పారిశుద్ధ్య స్వీపరు పోస్టులు	04	100/-
3	క్లాప్ మిత్రా	03	100/-
4	క్లాప్ మిత్రా & Shed	01	100/-
5	ఎలక్ట్రీషియన్	01	100/-
6	ముగ్గు, బ్లీచింగ్ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		500/-
7	వాటర్ వర్క్ సామాగ్రి సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		500/-
8	పారిశుద్ధ్య సిబ్బందికి స్టేషనరీ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		200/-
9	PH ఆర్టికల్స్ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		500/-
10	వీధి దీపములు విడి భాగములు సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		500/-

సం/- **తాతి విజయకుమారి,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి - గూటాల, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, గూటాల, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

టెండరు నోటీసు

రి.క. నెం.1/2024 తేది.15-3-2024

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, గూటాల గ్రామపంచాయతీకి 2024-2025 సం॥నకు అనగా ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు గల కాలమునకు ఈ దిగువన తెల్పిన వివిధ సేవలు నిర్వహించుటకు మరియు వివిధ రకాల సామాగ్రి సప్లయి చేయుటకు సంబంధించిన సీల్డు టెండర్లు ది. 20-03-2024వ తేదీ మధ్యాహ్నం గం॥ 2.00 లకు గ్రామపంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలేను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00లకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరం	పోస్టుల సంఖ్య	ధరావత్తు రూ.లలో
1	ట్యాంకు ఆపరేటరు పోస్టులు	03	100/-
2	పారిశుద్ధ్య స్వీపరు పోస్టులు	04	100/-
3	క్లాప్ మిత్రా	03	100/-
4	క్లాప్ మిత్రా & Shed	01	100/-
5	ఎలక్ట్రీషియన్	01	100/-
6	ముగ్గు, బ్లీచింగ్ సప్లయి చేయుటకు 2024-2025 సం.నకు టెండరు పిలుచుట		500/-
7	వాటర్ వర్క్ సామాగ్రి సప్లయి చేయుటకు 2024-2025 సం.నకు టెండరు పిలుచుట		500/-
8	పారిశుద్ధ్య సిబ్బందికి స్టేషనరీ సప్లయి చేయుటకు 2024-2025 సం.నకు టెండరు పిలుచుట		200/-
9	PH ఆర్టికల్స్ సప్లయి చేయుటకు 2024-2025 సం.నకు టెండరు పిలుచుట		500/-
10	వీధి దీపములు విడి భాగములు సప్లయి చేయుటకు 2024-2025 సం.నకు టెండరు పిలుచుట		500/-

సం/- **తాతి విజయకుమారి,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి - గూటాల, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

యూత్ స్పోర్ట్స్ క్లబ్‌లో పోలీసుల మెరుపు దాడి

నరసాపురం : మండలంలోని సీతారామపురంలో యూత్ స్పోర్ట్స్ క్లబ్‌లో సోమవారం సాయంత్రం నరసాపురం డిఎస్‌పి డాక్టర్ జి.శ్రీవేద ఆధ్వర్యంలో మొగల్తూరు పోలీసులు మెరుపు దాడి చేశారు. దీనికి సంబంధించి నరసాపురం రూరల్ సిఐ జి.దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పక్కా సమాచారం ప్రకారం క్లబ్‌పై దాడి చేశామని, ఈ దాడిలో 11 మందిని అరెస్ట్ చేసామన్నారు. వారి వద్ద నుంచి రూ.20,590 నగదు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గత ఏడాది డిసెంబర్‌లో ఈ క్లబ్‌పై పోలీసులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మొగల్తూరు ఎస్ఐలు జి.వాసు, వై.నాగలక్ష్మి పాల్గొన్నారు.

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి కోర్టు మరియు ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు, విజయవాడ
ఇన్
ఎఫ్.సి.ఓ.పి. నెం. 1543/2023

బిట్వీన్:
కటికల జీవన్ బాబు ..... పిటిషనరు
మరియు
కటికల సునీత ..... రెస్పాండెంటు
రెస్పాండెంటు చిరునామా :
కటికల సునీత, భర్త: జీవన్ బాబు,
ఆలపాడు గ్రామం, కైకలూరు మండలం,
ఏలూరు జిల్లా.

పై నెంబరు తెలిపిన పిటిషన్లలో ఇన్ ఎఫ్.సి.ఓ.పి. నెం.1543/2023, మీరు రెస్పాండెంటు అయివున్నారు. మీకు పై తెలిపిన కోర్టు నుండి నోటీసులు పంపించి ననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో కోర్టువారు ప్రజాశక్తి పేపరు ప్రకటనకు ది.12.03.2025న ఆర్డరు యివ్వటం జరిగినది. పై నెంబరు పిటిషన్లలో ది. 17.04.2025నకు వాయిదా అయివున్నది. మీకు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయుచున్నాము. కావున మీరు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10.30 గం॥లకు మీరు ప్రత్యక్షంగాగానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముగా కోర్టువారు తీర్మానము చేయుదురు.

//కోర్టువారి అనుమతితో//
వాయిదా తేదీ: 17.04.2025
విజయవాడ
ది.13.03.2025 — **ఎం. సురేష్ కుమార్**
న్యాయవాది, విజయవాడ

ఇన్ ది కోర్ట్ అఫ్ ది ఏజెంట్ టు గవర్నమెంట్, (జిల్లా కలెక్టర్), భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం
O.S.No. 147/2024

బిట్వీన్ :
పొట్ట పోతురాజు .... వాది
మరియు
కొర్స ధర్మరాజు .... ప్రతివాది
టు :
కొర్స ధర్మరాజు తండ్రి : పోతప్ప,
వయస్సు :43 సం'లు, వృత్తి : వ్యవసాయం, కులం: ST (కోయ), నివాసం: తీగనపల్లి, టి.నర్సాపురం మండలం, ఏలూరు జిల్లా.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన వాది ప్రతివాదిపై ఇంజన్క్షన్ దావా వేసియున్నారు, ఇట్టి దావా కేసు O.S.No.147/2024, ది.29-03-2025న వాయిదా కలదు. కావున ప్రతివాదికి అభ్యంతరాలు వున్నచో ది.29-03-2025న, ఉదయం. 10:30 గంటలకి మీరు కాని, మీ తరుపున న్యాయవాది ద్వారా కాని ఇట్టి కోర్టుకి హాజరై తెలియజేయగలరు. లేని యెడల పరోక్షముగా కోర్టువారు తీర్పును ఇవ్వగలరని తెలియజేయటమైనది.
తేదీ : 17-03-2025

// కోర్టు వారి అనుమతితో //
17-03-2025

PAYAM.RAVIVARMA, B.A,LL.M, ADVOCATE
Office: ITDA, Shopping Complex Room No.15, Old Market, Bhadrachalam Town and Mandal, B-Kothagudem District, TS-507111.

మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 5/2021

Between:
బ్యాంకు ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ రి.బై బ్రాంచ్ మేనేజర్ **...వాది**
అండ్
తోట దుర్గాదేవి వగైరా **...ప్రతివాదులు**
1వ ప్రతివాది: తోట దుర్గాదేవి, భర్త: దుర్గా ప్రసాద్, డోర్ నెం. 14-46-19/1, ఉంగరాల వారి వీధి, రామారావుపేట్, తాడేపల్లిగూడెం, వెస్ట్ గోదావరి జిల్లా.
2వ ప్రతివాది: తోట దుర్గా ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం. 14-46-19/1, ఉంగరాల వారి వీధి, రామారావుపేట్, తాడేపల్లిగూడెం, వెస్ట్ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీపైన వాది బ్యాంకు వారికి రావలసిన బాకీ రాబట్టుకొనుటకు గానూ మీపైన శ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నంబరు దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు త్రు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకోకుండ కాలయాపన చేయుచున్నందున, శ్రీకోర్టు వారు ప్రత్యామ్నాయ సర్వీస్ అయిన పేపర్ ప్రకటన ద్వారా దావా సమన్లు పంపించమని ఉత్తర్వులు ఇస్తూ **ది. 02-04-2025 తేదికి** వాయిదా వేసియున్నారు. కావున ప్రతివాదులు అయిన మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **ది. 02-04-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి, ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడును అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ అడబాల సుబ్రహ్మణ్యం B.Com. B.L.,
నరసాపురం — అడ్వకేట్, నరసాపురం, ప.గో.జిల్లా
ది. 10-03-2025 — స్టాండింగ్ కౌన్సెల్ ఫర్
బ్యాంకు ఆఫ్ బరోడా నరసాపురం బ్రాంచ్

మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 150/2019

Between:
బ్యాంకు ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ రి.బై బ్రాంచ్ మేనేజర్ **...వాది**
అండ్
పట్టిసాపు విట్టల్ లక్ష్మి రాజేశ్వరి వగైరా **...ప్రతివాదులు**
2వ ప్రతివాది: కట్ట వెంకన్న, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం. 21-2-25, బంగారు వారి చెరువు, పాలకొల్లు, వెస్ట్ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీపైన వాది బ్యాంకు వారికి రావలసిన బాకీ రాబట్టుకొనుటకు గానూ మీపైన మరియు 1వ ప్రతివాది పైన శ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నంబరు దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 2వ ప్రతివాది అయిన మీకు త్రు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకోకుండ కాలయాపన చేయుచున్నందున, శ్రీకోర్టు వారు ప్రత్యామ్నాయ సర్వీస్ అయిన పేపర్ ప్రకటన ద్వారా దావా సమన్లు పంపించమని ఉత్తర్వులు ఇస్తూ **ది. 05-04-2025 తేదికి** వాయిదా వేసియున్నారు. కావున 2వ ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **ది. 05-04-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి, ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడును అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ అడబాల సుబ్రహ్మణ్యం B.Com. B.L.,
నరసాపురం — అడ్వకేట్, నరసాపురం, ప.గో.జిల్లా
ది. 10-03-2025 — స్టాండింగ్ కౌన్సెల్ ఫర్
బ్యాంకు ఆఫ్ బరోడా నరసాపురం బ్రాంచ్